
బలివాడ కాంతారావు




# పదమూడో నెంబరు గది

"పదమూడో నంబరు గది"

ఇన్నాళ్లు తిరిగినా యిదివరకెక్కడా యిలా ధగ ధగ మెరిసే చక్కదనాన్ని చూడ లేదన్నట్లు ఆమె వేపు చూస్తున్నాను.

"ఏం ? సంశయిస్తున్నారా ?" అంది ఆమె.

ఆ రిసెప్షనిష్టు నేను చాంధసుడనుకుంటుందని "అబ్బే అబ్బే" అంటూ హోటలు గది తాళం అందుకున్నాను.

చుట్టూ కొండలు. కొండ చరియల్లో పచ్చని పొలాలు. కొండలపై మేఘాలు కదలుతున్నాయ్. మూడు రోజుల ముసురులా వుంది. పలచబడి వుండీ వుడిగీ చినుకులు అక్కడక్కడ రాలుతున్నాయి.

స్నానంచేసి బట్టలుమార్చుకున్నాను. గది ముందు వరండాలో గోడకు దీపం

వెలిగింది. ఏపని లేకపోయినా ఒకసారి మళ్ళీ ఆమెను చూడటానికి వెళ్ళాను. రాణివాసం, విశ్వాసం రెండూ మూర్తీభవించి వాసయోగ్యమైన అందమైన భవనంలా వుందామె! మాటాడుతుంటే కమ్మగా వుంది. మాటలు కలిపాను.

"మీరు దొడ్డవారిలా వున్నారే" అంది.

"నిజం చెప్పాలా? అబద్ధం చెప్పాలా?" అన్నా.

"దొడ్డవాళ్ళంతా ధర్మరాజులేగా?—యమధర్మరాజులెలా ఔతార"ంది.

ఈమె రాచిలుక కాదు, పోచిలుక కాదు. ఏదో రమ్యమైన చిలుక. ఈమెతో బంతులాడాలంటే నేను వింత రాచ కొడుకును కావాలి.

భోజనంచేసి, తిరిగివచ్చి మంచం మీద వాలిపోయాను. ఈమె నాదైతే, యింతులను బంతులుచేసి ఆడిన నా ముఖంమీద, కస్తూరీ తిలకంలా వుంటుం దకునున్నాను. పైన చల్లదనం రానురాను గదిలోనికికూడా చొచ్చుకుంది. దుప్పటి తీసి కప్పుకున్నాను, ఇది పదమూడో నంబరు గది, ఇందులో యే చెడ్డ కల లొస్తాయో? నా గడచిన జీవితపు తలపులే విషనాగులై నన్ను కాటు వేయ గలవు. దేనినో వెతుక్కుంటూ వచ్చా నన్నట్లు ఆరిసపనిసు నా వేపు తొలి సారి చూసిన చూపే నన్నింకా వెంటాడు తోంది. నాకు నిద్రరావటం లేదు. ఇది కొండల్లో ఏకాంతంగా వున్న హోటల్లో పదమూడో నంబరుగది. నేను కోన సీమలో పుట్టాను పెరిగాను. పాషాణాలమీద కాదు, పచ్చని ఆకుల మధ్య పెరిగాను. ఆకుల మధ్య నున్న ఆకుతేళ్ళే నన్ను కుట్టేసాయి. మొదట కుట్టినతేలు మరెవరో కాదు. ననుకన్న తండ్రి. నా సుఖం కోసం రెండు చేతు లతో ఆర్జించిన మా నాన్న, ఇది చాలదని కలవారింటి ఒకే కూతుర్ని యెంచి నా పెళ్ళి చేశాడు. అన్ని భాగ్యాలున్నా ఆరోగ్య భాగ్యం యెరగని యిల్లాలు. అనుమానాలు పెంచుకొని అభిమానాలు కాల్చుకున్న అర్ధాంగి. డబ్బు బుగ్గిలా పూసుకోడానికే పనికి వచ్చింది. కాని ఎగ్గులేని పరిమళాలను ప్రసాదించలేదు.

వరండాలో దీపం చుట్టూ పురుగులు చేరుతున్నయ్. రోజంతా ప్రయాణం చేసి అలసి వున్నాను. ఈ ఆలోచనలతో మరింత అలసి నిద్రపోయాను. కలత నిద్దరే కమ్మింది. వరండా వేపున్న గాజు కిటికీ మీద వీణ మీటించే సున్నితమైన వ్రేళ్ళ శబ్దాలు కలగని చప్పున లేచాను. ఏ దేవకన్యో వచ్చిం దనుకున్నాను. వరండాలో దీపాన్ని దర్శించడానికి వచ్చిన సీతాకోకచిలుకలు గాజు కిటికీతో ఢీ కొంటున్నాయ్.

బయట పురుగులూ, సీతాకోకచిలుకలూ దీపం చుట్టూ మూగి గెంతుతున్న శబ్దాలు వింటూనే మళ్ళీ మగత నిద్దర కమ్మేసింది. దడదడ తలుపు చప్పుడు. ఇది సున్నితమైన చప్పుడు కాదు. తలుపు తీశాను. బెడ్ కాఫీ ట్రేతో లోన బోయ్ పెట్టిపోయాడు. మళ్ళీ తలుపు బిగిద్దామంటే— ఒక నల్ల పిట్ట. అది కాకెత్తే ఉడుస్తూ వచ్చేది. అరవని పిట్ట. నలుపు అందమని నిరూపించే పిట్ట. ఆకలికి అక్కడ చేరినా, అవయవా లన్నీ అపురూపంగా, పుష్టిగా అమర్చి

కున్న పిట్ట. ఆ పిట్టకు మనిషి యేదో పేరు పెట్టి వుంటాడు. అది ప్రకృతిలో స్వేచ్ఛగా తిరిగిన పిట్ట. ఇంకా బాగా తెల్లవార లేదు. లైటు వెలుగులోనే నా కళ్ళ వేపు వరండా ప్రక్కనే వున్న క్రోటన్సుమొక్కమీదనిల్చొనిచూసింది. నా అవయవాలతో సంబంధం వున్న చూపది. అందుకేనా శరీరమంతా జర జర లాడి తలుపు మూసి పరుపుమీద పడి పోయాను. పైన ఆ పిట్ట సీతాకోక చిలుకల పైబడి చేస్తున్న వేట చప్పుడు వినిపిస్తోంది. నాకళ్లు చెమ్మగిల్లి పోయాయి.

ఆనాడు పిచ్చమ్మ అచ్చంగా ఈ పిట్ట లానే నా యింటికి చేరింది. ఆకలితో చేరినా వయసు పెంచిన బింకం ప్రతి అవయవాన్ని పుష్టిగా వుంచింది. ఎవరూ తాకని అడవి పువ్వు నా తోటలో వికసించింది, ఆనాటి పూవులోని అందానికి ముగ్ధుడనై దగ్గరయ్యాను. తిండి తో తీర్చి దిద్దిన ఆ కండలను ఆశించాను. పొందాను. ఆ పెరిగిన కండలు అమర్చిన గూడులో ఆశలను పొదుగుతున్న గుండె వుందని మరచాను. అనురాగాన్ని వికసింప జేసే చిహ్నాలను దాచుకో గలనా ?

మా ఆవిడ యిట్టే పసికట్టేసింది. పిచ్చమ్మను పిలచి నేను వింటుండగానే.

"మాకు పనిమనిషి అవసరంలేదు. నేను చేసుకోగలను పోవే" అంది.

"అమ్మనేదు బాబునేడు. అయినోళ్ళు నేక నీ పంచను సేరినాను. ఎటుపోతానమ్మా" అంది పిచ్చమ్మ.

"నా సంసారంలో చిచ్చుపెట్టి యింకా యెటు పోతానంటావా? ఎలా వచ్చావో అలా పోవే" అంది.

"అమ్మా! నీ కడుపు పండనేదు. నా కడుపున బాబుగారి యితనం తమసేత పెట్టేదాకైనా ఆగండమ్మా" అంది పిచ్చమ్మ.

చిలికి చిలికి యీ తగువు గాలివానైంది. పిచ్చమ్మ యెటు వెళిపోయిందో యీనాటికీ దాని జాడ తెలియ లేదు. నా భార్య కోపంగా.

"ఏ ఆడదీ మిమ్మల్ని ప్రేమించ లేదు. నేను ప్రయత్నించాను. అసలు మీకు నా అవసరం లేదు. నా డబ్బు ప్రధానం అంటూ కన్నవారింటికి వెళ్ళి పోయి తరవాత నాతో అన్ని బంధాలు తెంపుకుంది.

పచ్చని ఆకుల మధ్యనించి నా భార్యే యింకో తేలు అయి నన్ను కుట్టింది. ఇది పదమూడో నంబరు గది. నాకు సుఖ శాంతులను కలుగజేసే జత యిక్కడే కుదరకూడదా ? ఈ గది తాళాలు అందిచ్చిన చేతిలో ఆ చూపులో ఆ ప్రభావంవుంది. తప్పదు- ఈమె నాది'

తూరుపు కొండల్లో పారిపోతున్న మేఘాల మధ్య వెలిగిన వెలుగు నా గదిలో చీకటిని హరించివేసింది. లేచి పడమర వేపు కిటికీ కర్టెన్ లాగుదామని లేచాను. అటువేపురోడ్డు మీద చివ్వున ఆమె కనిపించింది. ప్రక్కనే ఒకడు. అతనికి కుడి చెయ్యి లేదు. కుడికాలు చొట్ట రెండు చంకల్లో కర్ర కాళ్ళు పెట్టుకుని నడుస్తున్నాడు. ఆమె తండ్రేమోననుకున్నాను. జుత్తు నెరవ

లేదు. అతని ముఖం యిటువేపు త్రిప్పగానే ఆమె అన్నయ్య అయ్యుంటాడనుకున్నా. ఉదయాన్నే అన్నయ్యతో షికారుకు వెళ్ళే అవసరం ఏం వుంటుంది? ఆమె చూపులూ, అతని నవ్వూ చూస్తుంటే, అతను యీమెకు దగ్గరివాడని నిర్ధారించుకున్నా. ఈమెకు ఈ గతెందుకు?

తర్జనభర్జనలతో గది కదల్లేదు. ఆమె ఉద్యోగం చెయ్యవలసిన అవసరం అతనివలన వచ్చిందేమో? అతనే భర్త అయితే విడాకులిచ్చి జీవితాన్ని మళ్ళీ చిగురించుకోకూడదూ? ఇది పదమూడో నంబరుగది. ఇందులో తేళ్ళూ,జెర్రులూ లేకపోయినా, నా ఆలోచనలే తేళ్ళూ, జెర్రులై ప్రాకి నన్ను కుట్టున్నాయ్. సాయంత్రం వరండాలో చప్పుడైంది.

ఆమె ఒంటరిగా రాలేదు, ఆ చొట్టవానితో వచ్చింది.

"లోపలకు రండి. మీ పేరు తెలీదు. కూర్చోండి" అన్నాను.

"నా పేరు శాంతి ఈ వేళంతా మీరు కనపడకపోతే యేం బాగు లేదో ఏమిటో అని వచ్చాను.

"అబ్బే బాగానే వుంది"

"అనుమానంతో పదమూడో నంబరు గదిలో దిగారుగదా"

"వారు...." అన్నాను.

"మరచాను. వీరు మా శ్రీవారు. ఏం? అలా కనిపించటం లేదా?"

"మీకు పెళ్ళయిందని అనుకోలేదు" అన్నాను.

"మీరు మాటాడుతుండండి. నేను అలా లోనే కూర్చుంటానని" అతను బయటకు వెళ్ళాడు.

"పాలిపోయి వున్నారు, మీకు యీ గది నచ్చలేదా?" అంది శాంతి.

"అబ్బే బాగుంది. ఐనా నేను అంత ఛాంధసుడునని యెందు కనుకున్నారు?"

"మీ ముఖం చూడగానే ఒకనాడు నేనెలా దేనికోసం వెతుక్కుంటూ యిక్కడకు వచ్చానో మీరూ అలా వచ్చారనిపించింది"

"మీ రెప్పుడొచ్చారు?"

"సరిగ్గా నిరుడు యీ రోజు లో వచ్చాను. నేనూ యీ గదిలోనే దిగాను. ఈ గది యీ వరసలో చివరను వుండటంమూలాన మీకూ ప్రకృతికి మధ్య యే అడ్డు తెరలు లేవు చూసారా? ఇక్కడనించి చూసిన దృశ్యాలు, విన్న శబ్దాలు. మానసికంగా బాధ పడుతున్న నాలో యెన్నో ఆలోచనలను సృష్టించి యిలా సుఖంగా వుండనిచ్చాయి. ఈ గది లక్కీ గది"

"మీ శ్రీవారికి యేదైనా యేక్సిడెంట్ జరిగిందా?" అంటూ మాటలు మార్చాను.

"పెళ్ళయిన కొత్తలో హనీమూన్‌కి కారులో వెళ్ళాం. అతను డ్రైవ్ చేస్తున్నారు. నే ప్రక్కనే కూర్చున్నాను వెనుకనించి చప్పున ఒక లారీ వచ్చి ప్రక్క నించి కారుకు ఢీకొంది. అతని కుడి చెయ్యి తెగింది. కుడి కాలు విరిగింది. నన్ను పెళ్ళాడటం వలన యీ అనర్థం జరిగిందని వాళ్ళ చుట్టాలంతా అంటే, అతను నన్ను పెళ్ళాడటం వలనే యింత పెద్ద ప్రమాదం జరిగినా బ్రతికానని సమర్థించారు. ఆసుపత్రి

నుంచి బయటపడ్డాక ఆ వాతావరణం నుంచి తప్పించాలని వున్న కాస్త డబ్బుతో వివిధ ప్రదేశాలు త్రిప్పారు. మా కన్నా హీన స్థితిలో వున్నవాళ్ళను, బాధ పడుతున్న వాళ్ళను చూసి, మా పరిస్థితి మెరుగని తృప్తిపడబోయాము. ఆ తృప్తి, ఆ సుఖసంతోషాలు ఎంత కాలమో లేవు. మనసును ఆనందం అనే వెలుగు వేపు త్రిప్పాలంటే–అదిగో ఆ బయట నున్న దీపంవేపు త్రిప్పి లాభ మేమిటి. తూరుపు వేపు తిరిగివుంటే సూర్యోదయాన్ని చూడగలుగుతాం."

"ఇక్కడ యీ వరండాలో నిల్చొనే సూర్యోదయాన్ని చూసారా?" అన్నాను.

"సూర్యునివేపు చూడలేదు. ఇక్కడ నించి నిల్చొని చూసిన సీతాకోకచిలుకల్లో, పిట్టల్లో కొండచిగుళ్ళలో సూర్యోదయాన్ని చూసాను. మనుషుల గొంతుకలు పలికిన సంగీతం విన్నాను, ఈ గది వదులుతుంటే యీ హోటలు యజమాని నాకీ వుద్యోగం యిచ్చాడు, ఈ హోటలు వెనుకనే మా యిల్లు. ఒకసారి వెళ్ళేముందు రండి" అంటూ శాంతి వెళ్ళడానికి లేచింది.

ఆమెవేపు ఎగాదిగా చూసాను.

"తెల్లా జెర్రులూ కుట్టే – వీబూతి రాసుకుని తృప్తి జెందుతున్నారేమో?" అన్నాను.

శాంతి చిరునగవుతో "తేళ్ళూ, జెర్రులూ మనిషికి కుట్టక మానుకుంటాయా? మనిషి మంత్రానికైనా నమ్మాలి. మందైనా రాయాలి. ఏదీ చెయ్యని వాళ్లని యేమనాలో నాకు తెలీదు." అంటూ రెండడుగులు వేసి కాస్త సీరియస్‌గా "ఈ చెదపట్టిన చెట్టును పట్టుకుని యెందుకు వ్రేలాడుతావని మీలాగే యీ హోటలుకు వచ్చిన ఒక పెద్ద అడిగాడు. తన యావదాస్తిని నా పరం చేస్తానన్నాడు. నన్ను యితనిని వదలి వచ్చేమన్నాడు. నాకున్న డబ్బు, సుఖం ఒకరు గడించి నాకు పెట్టలేదు నేను యీ రెంటింటిని అతికష్టం మీద గడించాను. వీటి విలువ నాకు తెలుసు. ఇది నా స్వంత సుఖం కాదు. నమ్మిన నా భర్త సుఖపడగా నేను సంతోషపడి పొందిన సుఖం. మీ ఆ సిపాసులతో విలువ కట్టలేని సుఖం యిదని అతనితో చెప్పాను. పెదవి విరిచిపోయాడు."

ఇలా అని శాంతి వెళ్ళిపోయింది. నేను గది నించి బయటకు రాలేదు. వరండా దీపం మళ్ళీ వెలిగింది. బయట మళ్ళీ చినుకులు రాలుతున్నయ్. రంగు రంగుల సీతాకోకచిలుకలు పచ్చని చెట్లను వదలి దీపం చుట్టూ మళ్ళీ మూగుతున్నయ్. మళ్ళీ తినమరిగిన నల్లపిట్ట ఉదయమే వస్తుంది. మాయవెలుగును ముద్దు పెట్టుకోడానికి వచ్చిన అమాయకమైన సీతాకోకచిలుక నోట్లో ఆహారమై పోతాయి. ఇలాంటి ఆలోచనలతో నిద్రపోయాను. మళ్ళీ పొద్దుయమే తలుపు తట్టి బోయ్ బెడ్ కాఫీ తెచ్చాడు. తలుపు మూసి వరండాలోనికి వచ్చాను. సీతాకోకచిలుకలను వేటాడుతున్న నల్లపిట్టను తరిమాను. అలా తరుముతూ తోట చివరకు వెళ్ళి – ఉషస్సులో సింగారాన్నంతా నెమిలిపింఛాల్లా విప్పుతున్న పచ్చని ప్రకృతి

చూసాను. అటు వేపు కొండ. తెల్ల మట్టిని యుగ యుగాలనుంచి ంలో దాచుకొన్న కొండ. మానవాళి హృదయానికై ఏదో ఒక మనిషి పట్టు ే కనుగొన్న బాక్సైయిట్ యిది. ి అలా ముందుకుపోతే ఉదయమే తం. పొలంలో పని చేసుకుంటున్న ు స్త్రీలు కలిసి పాడుకుంటున్న ం యింత దూరానికి సొన్నాయి ంలా వినిపిస్తోంది.

తిరిగివస్తే వరండాలో చచ్చిన పురు , సీతాకోక చిలుకలు పడివున్నాయ్ లినకొన్ని సీతాకోక చిలుకలు లైటు గోడకు అంటి పెట్టుకున్నాయి. ు పైకి లేస్తుంటే ఒక్కొక్క సీతాకోక చిలుక యెగిరి పూలమీద ( పోతున్నాయి.

శాంతి కాదు_ నేనే కోరికయి ని కుని దీపం వేపు కదిలే సీతాకోక కను. సుఖం ప్రతి మనిషి లో వుంటుంది. దాన్ని కనుగొన్న వా సుఖపడగలరు. అలా కనుగొన్నా శాంతి, ఆ బాక్సైయిట్ కనుగొ మనిషి, ఆ గీతం ఆలాపించే కో స్త్రీలు. వాళ్ళ అంతస్తుకు నేను ఎ గితే గానీ సుఖ పడలేను. ఈ మూడో నెంబరుగది నాకు కృ వెలుగు నించి అసలైన వెలుగు బా చూపించింది.

(ఆలిండియా రేడియో సౌజన్యం

'అనామిక' ప్రారంభ సంచికకు శుభాకాంక్షలు

అందాలరాణుల ఫ్యాషన్ వస్త్రములకు




ఫోన్: 7705, 73467.

బీసెంట్ రోడ్డు, గవర్నరుపేట

లక్ష్మీ జనరల్ స్టోర్స్, విజయవాడ-2